ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 27.11.2024 సమయం 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రముఖ వ్యాపార సంస్థ లంచం ఇచ్చిన ఆరోపణలపైనా, ఇతర సమస్యలపైనా పార్లమెంట్ లో గందరగోళ పరిస్థితులు నెలకొనడంతో ఉభయ సభలు రేపటికి వాయిదా పడ్డాయి.
2. మిషన్ భగీరథ ద్వారా సరఫరా చేసే తాగునీటి నాణ్యతపై ప్రజల్లో విశ్వాసం పెంపొందించాలని పంచాయితీ రాజ్ శాఖ మంత్రి అనసూయ సీతక్క అధికారులను ఆదేశించారు.
3. నిర్మల్ జిల్లాలో ఇథనాల్ ఫ్యాక్టరి నిర్మాణాన్ని నిలిపివేయాలని ప్రభుత్వం ఆదేశించింది.
4. కొత్త ఢిల్లీలో ఈరోజు బాల్య వివాహ ముక్త భారత్ జాతీయ ప్రచారాన్ని కేంద్ర ప్రభుత్వం లాంఛనంగా ప్రారంభించింది.

**RS-LS- ADJOURN:**

ప్రముఖ వ్యాపార సంస్థ లంచం ఇచ్చినట్టు వచ్చిన ఆరోపణల పై ఈరోజు 2వ రోజు కూడా ప్రతిపక్షాల గందరగోళం సృష్టించడంతో పార్లమెంటు ఉభయ సభలు రేపటికి వాయిదా పడ్డాయి. రాజ్యసభ మొదటి వాయిదా తర్వాత 11.30 గంటలకు తిరిగి సమావేశమైనప్పుడు , కాంగ్రెస్, వామపక్షం, డిఎంకె, టిఎంసి, ఎస్‌పి, ఆప్, ఇతర సభ్యులు సభను రోజంతా వాయిదా వేయాలని ఒత్తిడి చేస్తూ సమస్యలను లేవనెత్తారు. లోకసభలో , మధ్యాహ్నం 12 గంటలకు మొదటి వాయిదా తర్వాత దిగువ సభ సమావేశమైనప్పుడు , కాంగ్రెస్, సమాజ్‌వాదీ పార్టీ , డిఎంకె, టిఎంసి, ఇతర ప్రతిపక్ష సభ్యులు ఒక ప్రముఖ వ్యాపార సంస్థపై వచ్చిన లంచం ఆరోపణలతో పాటు ఇతర సమస్యల కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ సభా వేదిక వద్దకు దూసుకెళ్లారు.

సంయమనం పాటించాలని సభాపతి సభ్యులకు పదే పదే విజ్ఞప్తి చేసినప్పటికి వారు తమ నిరసనను కొనసాగించారు. దీంతో సభను రేపటికి వాయిదా వేశారు.

**NSD**

**SEETHAKKA:**

మిషన్ భగీరథ ద్వారా సరఫరా చేస్తున్న తాగునీటి నాణ్యతపై ప్రజల్లో విశ్వాసం , అవగాహన పెంచాలని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క అధికారులను ఆదేశించారు. మిషన్ భగీరథ నీటి విశ్వసనీయత గురించి ఆందోళన చెందుతూ చాలా మంది నిర్వాసితులు RO ప్లాంట్లు, బోర్‌వెల్ నీటిపై ఆధారపడుతున్నారని అన్నారు. హైదరాబాద్‌లోని సచివాలయంలో మిషన్ భగీరథ బోర్డు సమావేశం లో మంత్రి మాట్లాడుతూ.. మిషన్ భగీరథ పథకం కింద అందజేస్తున్న పరిశుభ్రమైన , రక్షిత మంచినీటిపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ప్రతి గ్రామ పంచాయతీలో అవగాహన కార్యక్రమాలు చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. RO-ట్రీట్ చేసిన నీటిని, బోర్‌వెల్ నీటిని అధికంగా ఉపయోగించడం వల్ల కలిగే దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యల గురించి నివాసితులకు తెలియజేయ వలసిన అవసరం ఉందని స్పష్టం చేశారు . మిషన్ భగీరథ నీటి నాణ్యతను రాష్ట్రస్థాయి నుంచి గ్రామస్థాయి వరకు సెమినార్‌ల ద్వారా తెలియజేయాలని, ఆ నీటి వినియోగాన్ని ప్రోత్సహించేలా ప్రచార కార్యక్రమం నిర్వహించాలని సీతక్క అధికారులను ఆదేశించారు.

**PTC, HYD**

**NIRMAL:**

నిర్మల్ జిల్లాలో ఇథనాల్ ప్రాజెక్టు ఫ్యాక్టరి నిర్మాణాన్ని నిలిపివేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష్ అభినవ్ ఆదేశించారు. దిలావర్పూర్, గండంపల్లి, ఆ చుట్టు పక్క ప్రాంతాల రైతులు ఈ ఫ్యాక్టరి నిర్మాణానికి వ్యతిరేకంగా జరుపుతున్న నిరసనపై ఒక నివేదికను ముఖ్యమంత్రికి సమర్పించామని తెలిపారు. ఇలా ఉండగా, ఈ ప్రాజెక్టుకు వ్యతిరేకంగా నిరసనలు తెలుపుతున్న గండంపల్లి, ముకుందపూర్, సముద్రపల్లి గ్రామాల రైతులు, మహిళలు,

పిల్లలతో సహా బాధితులతో జిల్లా కలెక్టర్ దిలావర్పూర్ మండల కేంద్రంలో సంప్రదింపులు జరిపారు. మరోవైపు ఇథనాల్ ఫ్యాక్టరీ ఏర్పాటును నిరసిస్తూ ఆందోళన చేస్తున్న గ్రామస్తులు ప్రభుత్వం ఆదేశాల మేరకు తమ ఆందోళనను విరమించారు. ప్రస్తుతం కొనసాగుతున్న ఫ్యాక్టరీ నిర్మాణాన్ని నిలిపివేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించింది.

**PTC, NIRMAL**

**దామోదర రాజనర్సింహ**

సంగారెడ్డి జిల్లా , ఆందో ల్ నియోజకవర్గంలో చేపట్టనున్న పర్యాటక ప్రాంతాల అభివృద్ధిపై ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ సమీక్ష నిర్వహించారు. సింగూరు ఆనకట్ట సుందరీకరణ, కూడళ్ల అభివృద్ధి , శిల్పాకృతుల గార్డెన్ అభివృద్ధికి సంబంధించిన డిజైన్లను మంత్రి పరిశీలించారు. ఆందో ల్, సంగారెడ్డి ప్రాంత ప్రజలకు ఆహ్లాదాన్ని పంచేలా పర్యాటక ప్రాంతాలు ఉండాలన్నారు. హైదరాబాద్‌లోని జలసౌధలో జరిగిన ఈ సమావేశంలో పర్యాటకశాఖ డిప్యుటి ఈఈ నటరాజ్ , ఆర్కిటెక్ట్ విజయ్ కుమార్ , సివిల్ ఇంజనీర్ వినీత్ పాల్గొన్నారు.

పిటిసి, సంగారెడ్డి

**LS-OTT:**

సామాజిక మాధ్యమంలో అసభ్యకరమైన విషయాలను అరికట్టేందుకు ఇప్పటికే ఉన్న చట్టాలను ఖచ్చితంగా మరింత బలోపేతం చేయాల్సి న అవసరం ఉందని సమాచార, ప్రసార శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ అన్నారు. ఈరోజు లోక్‌సభలో అనుబంధ ప్రశ్నలకు అశ్విని వైష్ణవ్ సమాధానం చెబుతూ. .. ఈనాడు సామాజిక మాధ్యమం పత్రికా స్వేచ్ఛకు పెద్ద వేదికగా ఉండగా, మరోవైపు అందులో సంపాదకీయమైన పరిశీలన లేకపోవడం వల్ల అనేక రకాల అసభ్యకరమైన కంటెంట్ ప్రసారం అవుతోందని తెలిపారు. OTT ప్లాట్‌ఫారమ్‌లలోని కంటెంట్‌పై

వైష్ణవ్ మాట్లాడుతూ, ఈ సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లు ఎక్కడి నుండి వచ్చాయో తెలియదని, అయితే వీటికి మన దేశ సంస్కృతికి చాలా తేడా ఉందని స్పష్టం చేశారు.

**NSD**

**HC:**

నారాయణపేట జిల్లా మాగనూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆహార కల్తీ ఘటనకు బాధ్యులైన వారిపై తీసుకున్న చర్యలపై నివేదిక సమర్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఈరోజు హైకోర్టు కోర్టు ఆదేశించింది. జిల్లాలోని మాగనూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిన్న 21 మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. మధ్యాహ్న భోజనం తిన్న విద్యార్థుల కు వాంతులు, విరేచనాలు కావడంతో వారిని ప్రభుత్వాసుపత్రికి తరలించారు. వారం రోజుల వ్యవధిలో ఒకే పాఠశాలలో ఇలాంటి ఘటన జరగడం ఇది రెండోసారి. గత వారం మధ్యాహ్న భోజనం తిన్న 50 మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు.

**PTC, NGKN**

**BAL VIVAH:**

దేశ వ్యాప్తంగా బాల్యవివాహాలను నిరోధించేందుకు ఉద్దేశించిన బాలవివాహముక్త భారత్ అనే జాతీయ ప్రచార కార్యక్రమాన్ని మహిళా శిశు అభివృద్ధి మంత్రి అన్నపూర్ణ దేవి ఈరోజు న్యూఢిల్లీలో ప్రారంభించారు. భారతదేశంలో బాల్య వివాహాలను పూర్తిస్థాయిలో అరికట్టేందుకు ఈ కార్యక్రమాన్ని చేప ట్టారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... బాల్య వివాహాలకు వ్యతిరేకంగా దృష్టి సారించవలసిన 130 జిల్లాలను ప్రభుత్వం గుర్తించిందని అన్నారు. బాల్య వివాహాలు నేరాల కిందకు వస్తాయని, మానవ హక్కుల ఉల్లంఘన కింద పరిగణించవలసి వస్తుందని మంత్రి తెలిపారు. దేశంలో బాల్య వివాహాల మహమ్మారిని రూపు మాపేందుకు ప్రభుత్వం నిరంతరాయంగా కృషి చేస్తోందని మంత్రి స్పష్టం చేశారు. ఒక ప్రత్యేక పోర్టల్ ను మంత్రి ప్రారంభించారు.

NSD

**కరీంనగర్**

జాతీయ న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాలకు అనుగుణంగా , కరీంనగర్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రెటరీ , సీనియర్ సివిల్ జడ్జి కే. వెంకటేష్ ఆధ్వర్యంలో కరీంనగర్ పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలలో బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు బాల్య వివాహాల నిరోధక చట్టం , బాల కార్మికుల, సైబర్ నేరాలు , వివిధ చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. బాల్యవివాహాలను నిరోధించడానికి తీసుకోవలసిన జాగ్రత్తలు, ఒకవేళ బాల్యవివాహాలు జరిగితే వాటి గురించి సమాచారం అందించవలసిందిగా కోరారు. బాల్యవివాహాలను అరికట్టడానికి విద్యార్థినీ విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు.
(పిటిసి, కరీంనగర్)

**జోగులాంబ గద్వాల**

జోగులాంబ గద్వాల జిల్లా , అల్లంపూర్ నియోజకవర్గం, ఉమ్మడి ఇటిక్యాల మండలం , ఎర్రవల్లి లోని ఎస్ఎన్ఎస్ కంపెనీ పై చర్యలు తీసుకోవాలని , శేకుపల్లి, కొండేరు, జింకలపల్లి, గ్రామాల మాజీ ప్రజా ప్రతినిధులు ఈరోజు హైదరాబాద్ లో ఉన్న కాలుష్య నియంత్రణ మండలికి లిఖితపూర్వకంగా పిర్యాదు చేశారు. త్రాగేనీటిని, పంటపొలాలను, పీల్చేగాలిని విషపూరితం చేస్తూన్న కంపెనీ పై కఠిన చర్యలు తీసుకోవాలని , వారు పిర్యాదులో పేర్కొన్నారు. పర్యావరణ పరిరక్షణ చట్టాన్ని , నదీజలాల కాలుష్య నియంత్రణ చట్టాన్ని , యధేచ్ఛగా ఉల్లంఘిస్తున్న ఎస్ఎన్ఎస్ కంపెనీని - శాశ్వతంగా మూసివేయాలని వారు కోరారు.
(పిటిసి, జోగులాంబ గద్వాల)

**పెద్దపల్లి ఎంపీ**

తెలంగాణ నుంచి వచ్చే భక్తులకు తిరుమల తిరుపతి దేవస్థానంలో మరింత మెరుగైన దర్శన సౌకర్యాలు కల్పించాలని పెద్దపల్లి ఎంపీ వంశీ కృష్ణ ఒక ప్రకటనలో లో తెలిపారు. ప్రస్తుతం ఢిల్లీ పర్యటనలో ఉన్న ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ను - ఆయన - ఈరోజు

కలిశారు. తెలంగాణ నుంచి తిరుమలకు వచ్చే భక్తుల సంఖ్య ఎక్కువగా ఉంటుందని , వారి దర్శనం కోసం ప్రత్యేక కేటాయింపులు, సదుపాయాలు అవసరమనీ - ఆయన - చెప్పారు.
(పిటిసి, మంచిర్యాల)

**NCR 1.0**

నేషనల్ సైబర్ రేంజ్ ( NCR) 1.0 ఈరోజు న్యూఢిల్లీలో ప్రారంభం అయింది. ప్రపంచ వాస్తవ సైబర్ బెదిరింపులకు వ్యతిరేకంగా సైబర్ సెక్యూరిటీ రీసెర్చ్ , ట్రైనింగ్, సిమ్యులేషన్‌ను పరీక్షించడానికి శిక్షణ ఇవ్వడానికి ఈ ప్లాట్ ఫారమ్ అవకాశం కల్పిస్తుంది. ఎన్‌సిఆర్ 1.0ని ప్రారంభిస్తూ, రాష్ట్రీయ రక్షా యూనివర్సిటీ డైరెక్టర్ కల్నల్ నిధీష్ భట్నాగర్ కీలకమైన సైబర్ సెక్యూరిటీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌లో దేశం స్వావలంబన సాధించే దిశగా ఈ ప్లాట్‌ఫారమ్ ఒక ముఖ్యమైన అడుగు అని అన్నారు. నేషనల్ సైబర్ సెక్యూరిటీ రిఫరెన్స్ ఫ్రేమ్‌వర్క్ ని కూడా ఈ సదస్సులో ప్రారంభించారు.

NSD

**సైబర్ క్రైమ్**

మంచిర్యాలలోని జూనియర్ కళాశాల విద్యార్థులకు పోలీసులు సైబర్ క్రైమ్ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ అఫ్ పోలీస్ కృష్ణమూర్తి మాట్లాడుతూ... ప్రస్తుత జీవన విధానంలో సెల్ఫోన్ వినియోగం చాలా పెరిగిపోయిందన్నారు. సెల్ ఫోన్ లోని ప్రొఫైల్ ఫొటోస్ తదితర వ్యక్తిగత సమాచారం గోప్యంగా ఉంచాలన్నారు. సైబర్ నేరం జరిగిన వెంటనే 1930కి కాల్ చేయాలన్నారు.

PTC, MNCL

**పీఎం విశ్వకర్మ రాజన్న సిరిసిల్ల జిల్లా**

అర్హులైన వారికి నిబంధనల ప్రకారం పీఎం విశ్వకర్మ పథకాన్ని అందించాలని రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అధికారులను ఆదేశించారు. జిల్లాలోని అన్ని మండలాలు,

సిరిసిల్ల, వేములవాడ మున్సిపాలిటీల నుంచి వచ్చిన దరఖాస్తులను పరిష్కరించాలని సూచించారు. ఆన్లైన్ లో దరఖాస్తు చేసిన వారి అప్లికేషన్ , డిక్లరేషన్, కులం సర్టిఫికెట్, ఆధార్ కార్డు, తదితర వివరాల కాపిని జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని జీఎం ఇండస్ట్రీస్ కు పంపించాలని ఆదేశించారు.

పిటిసి, రాజన్న సిరిసిల్లా

**KTR:**
రాష్ట్రంలో కాంగ్రెస్ పాలనలో రైతులు పడుతున్న ఇబ్బందులపై బీఆర్ఎస్ కార్య నిర్వాహక అధ్యక్షుడు తారక రామారావు ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను వదిలి సంక్షేమ పథకాలకు వెన్నుపోటు పొడిచిందని మండిపడ్డారు. ఈ రోజు సమాజిక మాధ్యమం ఎక్స్‌లో రామారావు మాట్లాడుతూ ... ఒకప్పుడు స్వావలంబన , ఆత్మవిశ్వాసంతో ఉన్న రైతులు ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం నుండి సహాయం లేకపోవడంతో నిరాశతో పోరాడుతున్నారని అన్నారు. వరుసగా రెండు పంటల సీజన్లలో రైతులకు రైతు భరోసా ఆర్థిక సహాయం అందించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని , గత సీజన్‌లో పాక్షిక సహాయం మాత్రమే అందించిందని తారక రామారావు విమర్శించారు.
**PN**

**దీక్షా దివస్....**

ప్రాణాలను సైతం లెక్కచేయకుండా తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన ఘనత మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర రావుకు దక్కుతుందని సంగారెడ్డి బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ అన్నారు. ఈనెల 29న జరిగే దీక్షా దివస్ పై సమావేశం నిర్వహిం చిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పాలనలో తెలంగాణ ఖ్యాతిని దేశానికి చాటి చెప్పిన ఘనత బిఆర్ఎస్ అధినేత చంద్రశేఖర్ రావుకు దక్కుతుందని , కాంగ్రెస్ పాలనలో రాష్ట్రం అధోగతి పాలయ్యే ప్రమాదం కనపడుతుందని అన్నారు.